# కడెం ప్రాజెక్టును ఆధునీకరిస్తాం

■ పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క

కడెం, జనవరి 10 : కడెం ప్రాజెక్టును ఆధునీకరించి ఆయకట్టు రైతాంగానికి సాగునీటిని అందించేలా కృషి చేస్తామని పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క పేర్కొన్నారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వా న్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్‌తో కలిసి ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా కడెం ప్రాజెక్టు ఆయకట్టు వివరాలు, ప్రస్తుతం డ్యాం వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాజెక్టు వరదగేట్లను పరిశీలించిన ఆమె మాట్లాడారు. ఈ వేసవిలో ప్రాజెక్టుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి వానకాలం నాటికి సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాత్కాలిక మరమ్మతుల కోసం రూ. 500 కోట్లు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని, అలాగే డీ-27,28 కాలువల ఆధునీకరణతో పాటు, వరద కాలువలను మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటామని, భారీ వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని ఆమె భరోసా కల్పించారు. అంతకుముందు కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావు, ఎంపీపీ అంథోని అలెగ్జాండర్, మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేశ్, మాజీ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, తదితరులున్నారు.

**చివరి ఆయకట్టు వరకు నీరందించాలి**

ఖానాపూర్ రూరల్, జనవరి 10 : సదర్మాట్ కాలువ చివరి ఆయకట్టు వరకు నీరాందించాలని పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఖానాపూర్ మండలం సదర్మాట్ కాలువ ఆనకట్టును ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎమ్మెల్యే అజీరా రేఖానాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సదర్మాట్ ఆయకట్టుకు ఉన్న 13 వేల ఎకరాల ఆయకట్టు వరకు నీరందించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, మేడంపల్లి సర్పంచ్ గూగ్లావత్ రాజేందర్, జంగిలి శంకర్ షబ్బీర్‌పాషా, జహీర్‌బాయ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి వేడుకలు

అల్ఫోర్స్‌లో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

నిర్మల్ అర్బన్, జనవరి 10 : బుధవారం జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ముందస్తు మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి రంగురంగుల ముగ్గుల వేశారు. విద్యార్థులు పతంగులను ఎగురవేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

**సోన్‌లో..**

సోన్, జనవరి 10 : సంక్రాంతి పండగను పురస్కరించుకొని సోన్‌లో విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. అనంతరం గాలి పటాలను ఎగురవేశారు. ఉపాధ్యాయులు ఎస్ సునీత, రత్నమాల, రమీల, ప్రవళిక, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి

నిర్మల్ టౌన్, జనవరి 10 : తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖలో పనిచేస్తున్న సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం జరిగేలా చూడాలని మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. న్యాయం జరిగేటట్లు చూస్తామని హామీ ఇచ్చినట్లు ఉద్యోగులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గంగాధర్, నాయకులు రత్నం, నాగలక్ష్మి, సుధాకర్, నిర్మల, శ్రీనివాస్‌చారి, వెంకట్రావ్, అన్నపూర్ణ, ప్రభ పాల్గొన్నారు.

## నేడు ప్రజావేదిక

లక్ష్మణచాంద, జనవరి 10 : ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజాప్రతి నిధులు, అధికారులు, ఉపాధి హామీ కూలీలు హాజరు కావాలని కోరారు.

## విహార యాత్రతో విద్యార్థులకు విజ్ఞానం

గవర్నర్‌ను సన్మానిస్తున్న పాఠశాల నిర్వాహకులు

నిర్మల్ అర్బన్, జనవరి 10 : విహార యాత్రలతోనే విద్యార్థులకు విజ్ఞానం లభిస్తుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్మల్‌లోని విజయ హైస్కూల్ విద్యార్థులు నార్త్ ఇండియా విహార యాత్రలో భాగంగా హర్యానా గవర్నర్‌ను రాజ్ భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు గవర్నర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశం నిర్వహించి యాత్ర విశేషాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అంబారాణి, కరస్పాండెంట్ నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్ రెడ్డి ఉన్నారు.

సమావేశమైన విట్టాపూర్, వెంకూర్ గ్రామాల పూర్వ ప్రజా ప్రతినిధులు

# పూర్వ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం

వెంకూర్, విట్టాపూర్ పూర్వ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు బుధవారం విట్టాపూర్‌లోని ప్రాథమిక పాఠ శాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. గ్రామ అభివృద్ధి పనులపై చర్చించుకున్నారు. అనంతరం అందరూ కలిసి భోజనం చేశారు. గతంలో ప్రజా ప్రతినిధులుగా సేవలందించిన నాయకులను సన్మానిం చారు. సర్పంచ్‌లు లక్ష్మీ రమేశ్, మగ్గిడి శృతి దిగంబర్, ఉప సర్పంచ్ దత్తురాం పటేల్, సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సరోజా సాయన్న, ఉమ్రి లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

- కుంటాల, జనవరి 10

## ఆర్గానిక్ ఫార్మింగ్ రిసెర్చ్ సెంటర్ సందర్శన

ఖానాపూర్ రూరల్, జనవరి 10 : ఖానాపూర్ మండలానికి చెందిన పలువురు రైతులు నిజామాబాద్‌లోని స్పైసెస్ బోర్డు ఇండియా ఆధ్వర్యంలో మైసూర్‌లో ఉన్న ఆర్గానిక్ ఫార్మింగ్ రిసెర్చ్ సెంటర్‌ను సందర్శించేందుకు వెళ్లారు. ఎరువుల తయారీ విధా నం, పురుగు మందుల వాడకంలో మెళకువలు, పంట ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్ నిర్వ హణ పద్ధతులను పరిశీలించారు. అధికారులు 25 మంది రైతులను తీసుకెళ్లారు.

గవర్నర్‌ను సన్మానిస్తున్న పాఠశాల నిర్వాహకులు

## మహిళలకు అవగాహన

కడెం, జనవరి 10 : భాగంగా బుధవారం మండలంలోని ధర్మాజిపేట గ్రామంలో మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మిషన్ శక్తి జెండర్ ప్రత్యేకాధికారి సావిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చిత్రకళ, షహనాజ్, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ గోపాల్, నిర్మల పాల్గొన్నారు

## క్రాప్‌లోన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెంబి, జనవరి 51 : పోడు పట్టాలు పొందిన ప్రతి రైతు క్రాప్‌లోన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో రాజ్‌కుమార్ తెలిపారు. రేపు మండల కేంద్రంలో రైతు వేదికలో క్రాప్‌లోన్ మేళా నిర్వహిస్తామని పేర్కొన్నారు. బ్యాంక్ అధికారులు పోడు పట్టాలు కలిగిన రైతులకు రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా బుక్ జిరాక్స్‌లు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తమ వెంట తీసుకురావాలని సూచించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

■ డీఎస్పీ గంగారెడ్డి

సోన్, జనవరి 10 : ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సోన్‌లోని నిర్వహించిన కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ చలాన్లు ఉంటే ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసుకోవాలని కోరారు. 200 ద్విచక్ర వాహ నాలు, 8 ఆటోలు, నాలుగు కార్లు గుర్తించి వాటికి చలాన్లు కట్టించారు. సీఐ నవీన్‌కుమార్, సోన్, లక్ష్మణచాంద, మామడ ఎస్ఐలు ఉన్నారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

సోన్, జనవరి 10 : సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. నిర్మల్ మండ లం రత్నాపూర్‌కాండ్లీ గ్రామంలో కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు. 65 ద్విచక్రవాహనాలు, 15 ఆటోలు, ఐదు కార్లను సీజ్ చేసి వాటిపై ఉన్న పెండింగ్ చలాన్లు కట్టించా రు. నిర్మల్ రూరల్ ఎస్ఐ చంద్రమోహన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ గంగారెడ్డి

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్

## పెంచికల్‌పాడ్‌లో చిరుత సంచారం !

కుంటాల, జనవరి 10 : మండలంలోని పెంచికల్‌పాడ్ గ్రామ శివారులోని పుండ్ర గంగారెడ్డికి చెందిన మక్కజొన్న పంటలో తన కూలీలు పనిచేస్తుండగా చిరుతపులి కనిపించింది. రైతులు, ఉప సర్పంచ్ కిష్టయ్య అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ హరిలత అనుమానిత పాద ముద్రలను పరీక్షించారు. చిరుతపులి ఆనవాళ్లు గుర్తించారు. భైంసా బీట్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్ వివరాలు తెలుసుకున్నారు. ఎఫ్ఎస్వో శ్రీనివాస్, ఎఫ్‌బీవో స్రవంతి, ప్రొటెక్షన్ వాచర్ ఆలం ఖాన్ ఉన్నారు.

పాద ముద్రలను పరీక్షిస్తున్న అటవీ అధికారి

## వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

నిర్మల్ అర్బన్, జనవరి 10 : బుధవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో బాగంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, టీ రామకన్నన్ తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

భైంసా, జనవరి 10 : దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పీఆర్టీయూ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ రావు, పీఆర్‌టీయూ నాయకులు పెద్దకాపు గజ్జారాం, బల్స గజ్జారాం, సుభాష్ పటేల్, నాయకులు ఉన్నారు.

## సాగునీరందించాలి

ఖానాపూర్ టౌన్, జనవరి 10 : ఖానాపూర్, కడెం మండలాల జీవనాధారమైన సదర్మాట్ కెనాల్ కింద రైతాంగం వేసుకున్న పంటలకు ఎస్ఆర్ఎస్పీద్వారా సాగునీరందించాలని గిరిజన, పంచాయితీరాజ్, మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్కకు ఖానాపూర్ సీపీఐఎంఎల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య వినతిపత్రం అందజేశారు. కడెం మండలం లింగాపూర్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని లింగాపూర్‌కు చెందిన పలువురు మంత్రికి వినతిపత్రం అందజేశారు.

కుభీర్, జనవరి 10 : పల్సి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ పల్సికి చెందిన యువజన సంఘం అధ్యక్షుడు సూర్యవంశీ విలాస్ ఆధ్వర్యంలో పలువురు యువకులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేశారు. రైతు బంధు సమితి అధ్యక్షుడు రాములు తదితరులు ఉన్నారు.

## ఒకరి రిమాండ్

లక్ష్మణచాంద, జనవరి 10 : పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకపర్చిన వ్యక్తికి బుధవారం ఫస్టక్లాస్ జడ్జి 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ గ్రామంలో ఈ నెల 7వ తేదీన గొడవ జరుగుతుందని డయల్ 100 ద్వారా సమాచారం రాగా సిబ్బంది అశోక్, దిలీప్ ఘటన స్థలానికి వెళ్లారు. మల్లాపూర్ గ్రామానికి చెందిన తలారి గణేశ్ పోలీసు సిబ్బందిని దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించారు. ఎస్ఐ శ్రీకాంత్ అతడిపై కేసు నమోదు చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా అతడికి 14 రోజుల రిమాండ్ విధించారు.

## రైతులకు అవగాహన

సోన్, జనవరి 10: సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో వరి సాగు చేసే రైతులకు బుధవారం మండల వ్యవసాయశాఖ అధికారి వినోద్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఈవో అంబాజీ, ఉప సర్పంచ్ స్వామి, ఎంపీటీసీ నాగయ్య, నర్సయ్య, సాగర్, గంగాధర్ పాల్గొన్నారు.

## అడవి పందుల బెడద

ముధోల్, జనవరి 10 : ముధోల్‌తో పాటు తరోడా తదితర గ్రామాల్లో అడవి పందులు మక్కజొన్న పంటకు నష్టం కలిగిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరోడాకు చెందిన ఓమేశ్ అనే రైతు రెండెకరాల్లో మక్కజొన్న పంట సాగు చేశాడు. అడవి పందులు ధ్వంసం చేయడంతో లక్షల్లో నష్టం వాటిల్లిందని వాపోయాడు. మండల వ్యాప్తంగా రైతులు మక్కజొన్న పంటను అధికంగా సాగు చేస్తున్నారు. పంట దెబ్బతింటుండడంతో పరిస్థితి దయనీయంగా మారిందని రైతులు వాపోతున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

By This deed I, the under singned **HAJIYANI SHERALI KAJIMOHAMED S/o.HAJIYANI KAJIMOHAMED ALIRAJALI,** Mother name **HAJIYANI RUKSHANABEN KAJIMOHAMED** R/o. H.No.5-6-97/Z-7, Kachi colony, Mdl:Nirmal Urban, Dist. Nirmal, T.S. have changed my name to **SHERALI HAJIYANI S/o.KAJIMOHD HAJIYANI** Mother Name **HAJIYANI RUKSHANABEN** for all future purpose.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు

తనిఖీల్లో పాల్గొన్న అధికారులు

కడెం, జనవరి 10 : పెద్దూర్ తండా, నర్సాపూర్ కాలనీ, పాండ్వాపూర్, అంబారిపేట గ్రామాల్లో బుధవారం ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. నిర్మల్ జిల్లా టాస్క్‌ఫోర్స్ నిఘా విభాగం, స్థానిక పోలీస్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ సంపత్‌కృష్ణ తెలిపారు. 10 లీటర్ల గుడుంబా, 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ రంగ స్వామి, ఆదిలాబాద్ నిఘా విభాగం సీఐ గంగారెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ జే రమేశ్ ఉన్నారు.

## జీపీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

మాట్లాడుతున్న కారోబార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, నాయకులు

నిర్మల్ టౌన్, జనవరి 10 : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ కారోబార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కూస శంకర్ పేర్కొన్నారు. బుధవారం నిర్మల్ టీఎన్జీవో కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ వర్కర్లకు వేతనాలు పెంచాలని కోరారు. జిల్లా నాయకులు కిషన్‌రావు, ప్రసన్న, రామన్న, హైమద్, భోజన్న పాల్గొన్నారు.

## రూ. 2 లక్షల మద్యం పట్టివేత

భైంసాటౌన్, జనవరి 10 : వానల్‌పాడ్‌లో బెల్టు షాపులో రూ. 2 లక్షల విలువ చేసే మద్యాన్ని పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ సీసీఎస్, రూరల్ పోలీసులు బెల్టు షాపుపై దాడి చేశారు. బెల్టు షాపు నిర్వాహకుడు జగన్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**కుంటాలలో..**

కుంటాల, జనవరి, 10: మండలంలోని పెంచికల్‌పాడ్ గ్రామంలో బుధవారం పక్కా సమాచారంతో ఒక వ్యక్తి ఇంట్లో తనిఖీ చేయగా రూ. 5585 విలువ గల మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ హన్మండ్లు తెలిపారు.

## గ్రామ దర్శిని కార్యక్రమం

కుభీర్, డిసెంబర్ 10 : మండలంలోని రంజనీ గ్రామంలో భైంసా పట్టణంలోని వేదం స్కూల్ 8వ తరగతి విద్యార్థులు తమ పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు గ్రామదర్శిని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ ఎండీ షరీఫ్, సర్పంచ్ రంగారావు, ఎంపీటీసీ పంతుల హన్మాండ్లు, వీడీసీ అధ్యక్షుడు ధన్గరి బాలాజీ, మాజీ వీడీసీ పంతుల దేవేందర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బాజిరెడ్డి, ఏడీలు బ్రహ్మజీ, నరేందర్, సాయినాథ్, వ్యాస్ పాల్గొన్నారు.

## యాదవ సంఘం కార్యవర్గం

కడెం, జనవరి 10 : బెల్లాల్ యాదవ సంఘం నూతన కార్య వర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దానవేణి వెంకటేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా గోపు నారాయణ, ప్రధాన కార్యదర్శిగా మల్యాల రాజు, కోశాధికారిగా మల్యాల నరేశ్, నేతుల వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని స్థానిక యాదవ సంఘం నాయకులు సన్మానించారు.

## మహేంద్ర సంఘం

దస్తురాబాద్, జనవరి 10 : మహేంద్ర సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాపాల రంజిత్, ఉపాధ్యక్షుడిగా సంద గంగాధర్, గౌరవ అధ్యక్షుడిగా రపాల నారాయణ, సంద వెంకన్న, కోశాధికారిగా కొంటు రాజన్న, కార్యవర్గ సభ్యులుగా రపాల రవీందర్, ప్రవీణ్, పోతు శ్రీధర్, శశికుమార్, పోతు గంగన్న, సంద తిరుపతిని ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సత్కరించారు.

## కొబ్బరికాయల వేలం

దిలావర్‌పూర్, జనవరి 10 : కదిలి పాపహరేశ్వర ఆలయం వద్ద బుధవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో కొబ్బరి కాయల వేలం నిర్వహించారు. బోరిగాం గ్రామానికి చెందిన భూక సత్యం పాల్గొన్నారు. రూ. 3 లక్షల 66,500 వేలం దక్కించుకున్నట్లు దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్ గౌడ్ తెలిపారు.

## అయోధ్య రాములోరి అక్షింతల పంపిణీ

అక్షింతలతో వెళ్తున్న భక్తులు

దస్తురాబాద్, జనవరి 10 : మండలంలోని బుట్టాపూర్ గ్రామ పరిధిలోని చెన్నూర్‌లో బుధవారం అయోధ్య రాములోరి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఆలయం నుంచి అక్షింతలను ర్యాలీగా తీసుకెళ్లి భక్తులకు పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్‌పర్సన్ రామడుగు శైలజారమేశ్‌రావు, ఆలయ చైర్మన్ ఆకుల రాజన్న, పండితులు వంశీకృష్ణ, సర్పంచ్ బాదే నిరోషాలక్ష్మీరాజం, మహిళలు, భక్తులు, తదితరులున్నారు.

## నేటి నుంచి సీసీఐ కొనుగోళ్లు బంద్

భైంసా, జనవరి 10 : భైంసాలో సీసీఐ కొనుగోళ్లు గురువారం నుంచి 17వ తేదీ బుధవారం వరకు సీసీఐ కొనుగోళ్లు బంద్ ఉంటాయని సీసీఐ అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వారం రోజుల పాటు కొనుగోళ్లు బంద్ ఉంటాయని, రైతులు గమనించాలని కోరారు. అంతేకాకుండా అమావాస్య సందర్భంగా భైంసా మార్కెట్‌లో బీట్ బంద్ ఉంటుందని మార్కెట్ కార్యదర్శి అడెల్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు సహకరించాలన్నారు.

**కుభీర్‌లో..**

కుభీర్, జనవరి 10 : గురువారం నుంచి 16వ తేదీ మంగళవారం వరకు సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు జరుగవని మార్కెట్ కమిటీ కార్యదర్శి గంగన్న తెలి పారు. 17న బుధవారం యధావిధిగా పత్తి కొనుగోళ్లు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## భైంసాలో క్రీడా పోటీలు

భైంసా, జనవరి 10 : భైంసాలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శశి మాట్లాడుతూ జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఏబీవీపీ కన్వీనర్ గంగాప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాశ్, వినయ్, తదితరులు ఉన్నారు.

కబడ్డీ ఆడుతున్న యువకులు